Tharuni

Supported by

British Deputy High Commission Hyderabad



# తెలుసుకుందాం

## అక్రమ రవాణాను అరికడదాం...

# కృతజ్ఞతలు

మానవ అక్రమ రవాణా మరియు దుష్పరిణామాలు మరియు అరికట్టే పద్ధతులపై బాలలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన పాకెట్ పుస్తకాన్ని తీసుకురావడంలో సహాయపడిన బ్రిటీష్ డిప్యూటీ హై కమిషన్, హైదరాబాద్ వారికి తరుణి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుతుంది.

యాదగిరి మరియు భువనగిరి పట్టణాలలో, మానవ అక్రమ రవాణా యొక్క ప్రమాదాలను విద్యార్థులు మరియు యువజనులకు వివరించుట, మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు అవసరమైన ప్రక్రియలు మరియు నిబంధనలపై చట్టం అమలు పరిచే సంస్థల సామర్థ్యాలను పెంపొందించడం తద్వారా బాధితులను రక్షించి వారికి న్యాయం అందేలా చూడడం. అంతే కాకుండా తెలంగాణా రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్రమ రవాణా సమస్యను ఎదుర్కోవటానికి అవసరమైన చర్యలను ప్రారంభించడానికి భాగస్వాములకు ఒక వేదికను ఏర్పాటుచేయడం.

ఈ పాకెట్ బుక్‌లోని మెటీరియల్ HELP NGO మరియు తరుణి యొక్క సొంత ప్రచురణల నుంచి రూపొందించబడినది

ఈ సమస్య యొక్క తీవ్రతను విద్యార్థులు అర్థం చేసుకోవడంలో మరియు సాధ్యమైన పరిష్కారాల కొరకు ఈ పుస్తకములో అందించిన సమాచారం సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము.

అంతే కాకుండా, అమూల్యమైన మద్దతును అందించిన శ్రీ మహేష్ భగవత్, IPS, పోలీస్ కమిషనర్, రాచకొండ గారికి, ఈ ప్రాజెక్ట్ ద్వారా అక్రమ రవాణాను అరికట్టడానికి మద్దతునిచ్చేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి తరుణి సంస్థ రుణపడి ఉంటుంది.


## డాక్టర్ మమతా రఘువీర్ ఆచంట

తరుణి సంస్థ వ్యవస్థాపకురాలు

| | | |
|---|---|---|
| Contact No. | : | 040-24072038, + 91 98494 18592 |
| E-Mail | : | mamatha@tharuni.org |
| Facebook | : | http://www.facebook.com/Tharuni.org |
| Twitter | : | @Tharuni_org |
| Blog | : | blog.tharuni.org |
| Website | : | www.tharuni.org |

## బాలురు(బాలికలు) అంటే ఎవరు?

ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల సదస్సు ప్రకారం 18 సంవత్సరాలు నిండని ప్రతి మనిషి బాలుడు(బాలిక)గా పరిగణించబడుతాడు (పరిగణించబడుతుంది).

## బాలలకున్న హక్కులు ఏమిటి?

అందరు బాలలు ఈ క్రింద ఇవ్వబడిన హక్కులను కలిగి ఉంటారు.

- ✓ **జీవించే హక్కు:** నాణ్యతతో కూడిన వైద్యసేవలను పొందుతూ ఆరోగ్యంగా జీవించే హక్కు ప్రతి బాలునికీ కలుగజేయాలి. శిశువులలో ఆడ, మగ అనే వివక్షతను సూచించే లింగ నిర్ధారణ పరీక్షలను నియంత్రించడం ద్వారా భ్రూణ హత్యలను (శిశు హత్య) లను నివారించడం.
- ✓ **అభివృద్ధి పొందే హక్కు:** శరీర పోషణకు పోషకాహారం, జ్ఞాన సముపార్జనకు విద్య, ఆరోగ్యానికై వైద్య సదుపాయాలను పొందటం ద్వారా శారీరక, మానసిక, ఆరోగ్యపరంగా అభివృద్ధి పొందే హక్కును కలిగి ఉండాలి.
- ✓ **భాగస్వామ్య హక్కు:** విద్యతోపాటు ఆట పాటల్లోను పాల్గొను (భాగస్వామ్యం) హక్కు తమ ఉనికిని, అభివృద్ధికి సంబంధించిన తన ఆలోచనలను అభిప్రాయాలను

సమాజంతో పంచుకొనేందుకు మరియు తగినంత విశ్రాంతి, వినోదాలను పొందేందుకు ఆట, పాటలలో భాగస్వామ్యం పొందే హక్కు కలిగి ఉండడం.

✓ **రక్షణ పొందే హక్కు :** అన్ని రకాల వేధింపుల నుంచి, దోపిడీల నుంచి రక్షణ పొందే హక్కు లైంగిక వేధింపులు, ఆర్థిక దోపిడీకి గురి కాకుండా రక్షణ పొందే హక్కును కలిగి ఉండడం తన పట్ల జరిగే అన్ని రకాల హింసల నుండి రక్షణ పొందడం.

## ప్రపంచ వ్యాప్తంగా అక్రమ మానవ రవాణా - కొన్ని వాస్తవాలు



1) ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం మానవ రవాణా దాదాపు ప్రతి ఒక్క దేశాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది ఒక అంతర్జాతీయ కోట్ల డాలర్ల వ్యాపారంగా మారింది. ప్రపంచంలోని అత్యంత వేగంగా పెరుగుతున్న క్రిమినల్ పరిశ్రమలలో అక్రమ రవాణా ఉంది. ప్రతి సంవత్సరం సుమారుగా 99 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతోంది.

2) ప్రపంచ వ్యాప్తంగా మానవ అక్రమ రవాణా ద్వారా నిర్బంధించబడిన 2.5 కోట్ల మంది ప్రజలు నిర్భందించబడిన కార్మికులుగా ఉన్నారు

3) ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం మొత్తం 71% బాధితులలో 51% మంది మహిళలు మరియు 20% మంది బాలికలు.

4) యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్-2016 గ్లోబల్ రిపోర్టు ప్రకారం అక్రమ రవాణాకు గురియైన వారిలో 54% మంది లైంగిక దోపిడి కోసం ట్రాఫికింగ్ చేయబడినారు.

5) సెక్స్ ట్రాఫికింగ్‌నకు గురియైన వారిలో మెజారిటి బాధితులు మహిళలు కాగా పురుషులు కూడా బాధితులవుతున్నారు.

6) డ్రగ్స్ అండ్ క్రైమ్ ఆన్ యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ప్రకారం, ఇతర నేరాలతో పోలిస్తే మానవుల అక్రమ రవాణా కేసుల్లో అధిక సంఖ్యలో మహిళలు దోషులుగా గుర్తించబడినారు.

7) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో కూడా సెక్స్ ట్రాఫికింగ్ సంఘటనలు ఉన్నాయి.

8) ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో బాధితులు ఉన్నప్పటికీ, మానవ రవాణా కేసులలో ప్రాసిక్యూషన్ రేట్లు తక్కువగా కనిపిస్తాయి.

## అక్రమ రవాణాకు సంబంధించి భారత దేశ గణాంకాలు

జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం 2016 లో అక్రమ రవాణా చేస్తున్న 8,000 మందికి పైగా కేసులు నమోదయ్యాయి. 182 మంది విదేశీయులతో సహా 23,000 మంది బాధితులని రెస్క్యూ చేయబడినట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. వీరిలో 9,034 (58%) మంది వయస్సు 18 సంవత్సరాలు లోపు కావడం విచారకరం.

దేశంలో మొత్తం కేసుల్లో 3,579 (44%) మంది మానవ రవాణాకు సంబంధించిన కేసులతో పశ్చిమబెంగాల్ మొదటి స్థానంలో, రాజస్థాన్ 1,422 (17.5%) కేసులతో రెండవ స్థానములో, 2014లో ముందు యునైటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని భాగంగా ఉన్న తెలంగాణలో 561 కేసులతో మూడవ స్థానంలో (ఆంధ్రప్రదేశ్‌లో 274 కేసులు నమోదయ్యాయి) ఉన్నది. తర్వాత గుజరాత్‌లో 548, మహారాష్ట్రలో 517 మరియు తమిళనాడులో 434 కేసులు నమోదు అయ్యాయి.

యాదగిరి గుట్ట పట్టణములో దాదాపు 112 కుటుంబాలు వేశ్య వృత్తిలో ఉన్నట్లు జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన అధ్యయనంలో తెలిసింది. ముఖ్యంగా వారు గాంధి నగర్, గణేష్ నగర్ మరియు యాదగిరిపల్లి వీధుల్లో స్థిర నివాసం ఏర్పరుచుకొని జీవిస్తున్నారు.

427 మంది దొమ్మర కులానికి చెందినవారిలో 176 బాలికలు మరియు 147 మహిళలు. 104 పురుషులు వారికి సహాయపడుతున్నారు.

క్రైం ఇన్వెస్టిగేటింగ్ డిపార్టమెంట్ (CID) మార్చ్, 2018 లో నిర్వహించిన దాడుల్లో దాదాపు 40 బాలికలు మరియు మహిళలు రెస్క్యూ చేయబడినారు.

ఇది ప్రఖ్యాతమైన దేవస్థానం అయినప్పటికీ గత కొన్ని దశాబ్దాలుగా వ్యభిచార కేంద్రంగా ఉంటుందని మరియు ఇది అందరికి తెలిసిన విషయమే అని స్థానికులు చెప్తుంటారు.

ఈ మధ్య ఒక ప్రయివేట్ నర్సింగ్ హోమ్ పై దాడి చేయగా అక్కడ 40 ఆక్సిటోసిన్ (oxytocin) అంపుల్స్ దొరికాయి. 10 సంవత్సరాలలోపు వయస్సున్న బాలికలకు ఈ హార్మోన్ ఇచ్చి వారిని పుష్పవతిగా మార్చి పడుపు వృత్తిలో దించుతారని అరెస్ట్ చేయబడిన డాక్టర్ తెలిపాడు. పడుపు వృత్తిలో దించబడుతున్న బాలికలంతా అక్రమ రవాణాకు గురైన బాధితులే కావడం విచారకరం.

# ట్రాఫికింగ్ అంటే ఏమిటి?




18 సంవత్సరాల లోపు బాలలు/బాలికలు ఎవర్నైనా వారి అనుమతితో గానీ అనుమతి లేకుండా గానీ ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మోసం చేసి, మాయ చేసి, ప్రలోభపెట్టి, కిడ్నాప్ చేసి బలవంతంగా లేదా ఇతర పద్ధతులలో అయినా సరే తరలించడాన్ని "ట్రాఫికింగ్" అంటారు. అలాగే ట్రాఫికింగ్‌కు గురైన బాలలను వ్యభిచార వృత్తిలోకి దించడం, ఇతర పద్ధతులలో లైంగిక వేధింపులు, బలవంతంగా, కార్మికులుగా, సేవకులుగా వినియోగించుకోవడం, నియమించడం జరుగుతుంది.

## అక్రమ రవాణా బాధితులు:

- సాంఘికంగా అణగారిన వర్గాలు, బడుగు బలహీన వర్గాలవారు ట్రాఫికింగ్ బారినపడుతున్నారు. వారిలో
  - → వయస్సులో ఉన్న బాలికలు
  - → స్త్రీలు
  - → చిన్నపిల్లలు (ఆడ/మగ)
  - → పురుషులు

## అక్రమ రవాణా ఉద్దేశ్యం ఏమిటి?

- అక్రమ రవాణా ప్రధాన కారణం దోపిడి, ఈ దోపిడి ఈ క్రింది రూపాల్లో ఉండవచ్చు
  - → బలవంతపు వ్యభిచారం
  - → శ్రామిక దోపిడి (గనులు,కట్టుబడి పరిశ్రమలు, పరిశ్రమలు)
  - → బలవంతపు యాచక వృత్తి
  - → గృహ సేవల రంగములో పనిచేయుట
  - → బలవంతంగా వ్యవసాయ కూలీలుగా పనిచేయుటకు



## అక్రమ రవాణాకు కారణాలు:

### ముఖ్యమైన కారణాలు:

✓ పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఇతర వృత్తి పనులు తెలియక పోవుట, లింగ వివక్ష

### ఇతర కారణాలు:

- బాలల మరియు మహిళల హక్కుల అణిచివేత

→ బాలల మరియు మహిళల పట్ల తీవ్ర వివక్ష మరియు అసమానతలు

→ అణగారిన కులాలు, గిరిజన మహిళల పట్ల తీవ్ర వివక్ష మరియు వారి శ్రమ దోపిడి

→ కుటుంబం నుండి రక్షణ లేకపోవుట

→ ప్రకృతి వైపరీత్యాలు (కరువు, పంట నష్టాలు, భూకంపాలు మొదలగునవి)

→ అధిక ఋణాలు

→ కట్టు బానిసత్వం

→ విహార స్థలాలు

→ అవినీతి

→ రాజకీయ అనిశ్చితి

→ సాంఘిక మరియు ఆర్థిక అసమానతలు

→ వలసలు

→ వరకట్న దురాచారం



## ట్రాఫికింగ్‌కు దారి తీస్తున్న సందర్భాలు:

- ప్రేమలో పడటం, ప్రేమికుడు మోసం చేయడం
- ఉద్యోగం పేరున మోసం చేసి వృత్తిలోకి దించడం
- పేదరికం వల్ల, గత్యంతరం లేని స్థితిలో మోసపోయి
- తమ కుటుంబాన్ని పోషించుకోవడం కోసం వృత్తిలోకి దిగడం
- జోగిని వ్యవస్థ ద్వారా వృత్తిలోకి దించబడడం
- సినీమా వ్యామోహంలో ఇంటి నుండి పారిపోవుట
- ఇష్టం లేని వానితో పెళ్లి
- బలాత్కారం చేసి వృత్తిలోకి దించడం

- కిడ్నాప్ చేసి వృత్తిలోకి దించడం
- ఆశలు పెట్టి వృత్తిలోకి దించడం

## ట్రాఫికర్స్ అంటే ఎవరు?

- బ్రోకర్స్, పింప్స్, ఓనర్స్, స్నేహితులు
- రాజకీయాలతో సంబంధాలు కలిగి నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు
- అమ్మాయిలను ప్రేమ పేరిట మోసం చేసి విక్రయించే వ్యక్తులు
- సొమ్ములు, మేకప్, డ్రెస్సుల ఆశ చూపి ఆర్థికంగా లాభం చూపిస్తామని ప్రోత్సహించే వ్యక్తులు
- సినిమా ఫీల్డ్‌తో సంబంధాలు ఉన్నాయని నమ్మబలికే వ్యక్తులు
- ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికే వ్యక్తులు
- గతంలో వ్యభిచార వృత్తిలో ఉన్న మహిళలు, పురుషులు

## అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు మరియు వారి భాగస్వాములు:

క్రింద తెలుపబడిన వ్యక్తులు ఈ వ్యాపారములో పాల్గొనే అవకాశమున్నది:

- కొనుగోలు దారులు (డబ్బు ఉన్న వ్యక్తులు), గనులు, పరిశ్రమల యజమానులు, వ్యభిచారులను తయారుచేసేవారు, వ్యభిచార గృహాల నిర్వాహకులు, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనే మాఫియా వర్గాలు.

- కొంత మంది పోలీసులు, వీసా, పాస్ పోర్ట్ జారీచేసే ప్రభుత్వ అధికారులు
- కొంత మంది రాజకీయ నాయకులు (వారి వారి స్వంత ప్రయోజనాన్ని ఆశించి ట్రాఫికింగ్‌నకు సహాయపడుతారు), తెలిసిన వ్యక్తులు, బంధువులు, స్నేహితులు, ఇరుగు పొరుగువారు, భూస్వాములు, కట్టుబడి పనులు చేయించే కాంట్రాక్టర్లు
- అక్రమ రవాణాకు గురికాబడిన వ్యక్తులే ఆ తర్వాత అక్రమరవాణా ఏజంట్లుగా మారుతారు
- ట్రక్. బస్ డ్రైవర్స్, కండక్టర్లలో కొందరు, టాక్సీ మరియు ఆటో డ్రైవర్స్
- తరుచు విదేశాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు
- మత్తు పదార్థాల రవాణాదారులు
- ఇతర దేశాలలో, పట్టణాలలో మంచి జీవన భ్రుతి కల్పిస్తామని మోసపు మాటలు చెప్పేవారు
- కొన్ని ఉపాధి కల్పన సంస్థల సిబ్బంది మరియు వారి ఏజెంట్లు



## అక్రమరవాణాకు సహకారం అందించేవారు

- ఈ వ్యాపారం కొరకు డబ్బు పెట్టుబడి పెట్టేవారు, కోరినంత మందిని అందుబాటులో ఉంచుటకు మధ్యవర్తులు, తార్పుడుగాళ్ళు
- అక్రమరవాణాకు తగిన వ్యూహం రూపొందించేవారు
- తప్పుడు ధృవపత్రాలు, ఇతర డాక్యుమెంట్స్ తయారు చేసే వారు
- అవినీతి అధికారులు, వారికి అండదండలు అందించేవారు
- విషయాలను సేకరించేవారు
- బలప్రయోగం చేసేవారు
- సరిహద్దులు దాటించుట, వారి ప్రయాణం, వసతి మొదలగునవి కల్పించే వ్యక్తులు

- వ్యభిచార గృహాలు నడిపేవారు
- అక్రమరవాణా సందర్భంలో బాధితులను కనిపెట్టి ఉండేవారు, కొద్ది మంది హోటల్ యజమానులు

## ట్రాఫికర్స్ ఉపయోగించే కొన్ని చిట్కాలు

- కష్టాలు, నష్టాల్లో ఉన్న వారిని గుర్తించి, వారికి ఆత్మీయంగా మెలుగుతూ ఉంటారు
- అపరిచిత వ్యక్తులు బస్టాండుల్లో, రైల్వే స్టేషన్లలో కనిపించి పరిచయం చేసుకొని తరుచూ ఇంటికి వస్తూ ఉండటం
- పిల్లలు స్కూలులో, ఆట స్థలాల్లో ఆడుకుంటూ ఉండగా వారితో స్నేహంగా మెలగడం
- ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే కుటుంబాలతో పరిచయం చేసుకొని వారి పిల్లలకు ఉపాధి, ఉద్యోగ వసతి కల్పిస్తామని నమ్మబలికి ఇతర పట్టణాలకు తీసుకొనివెళ్తామని చెప్పడం

## ట్రాఫికింగ్‌నకు గురియైన బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు

- ఆకలి
- మత్తు పదార్థాలకు బానిసలు కావడం
- హత్యకు గురికావడం

- వంటిపై సిగరెట్లతో కాల్చడం వల్ల కలిగే గాయాలు
- గదులలో బందించబడుట
- బ్లాక్ మెయిలింగ్
- తాగమని బలవంతం చేయబడం
- సామూహిక బలాత్కారానికి గురికావడం
- దెబ్బలు, హింసకు గురికావసిన పరిస్థితులు ఏర్పడటం. ఫలితంగా వారు శారీరక, మానసిక రుగ్మతలకు లోనుకావడం.

**అమ్మివేయబడుతున్న బాలలు ఎదుర్కుంటున్న సమస్యలు**

- లైంగిక వేధింపులకు/దోపిడికి, హింసకు గురికావచ్చు
- బలవంతపు లైంగిక చర్యలు, అత్యాచారం వలన హెచ్ఐవి/ఎయిడ్స్ మరియు ఇతర సుఖ వ్యాధుల బారిన పడవచ్చు.
- లైంగిక దోపిడికి, హింస వలన మానసిక వ్యధకు గురికావచ్చు
- లైంగిక దోపిడికి అనగా వ్యభిచారం, సెక్స్ టూరిజం, అశ్లీల వీడియోల షూటింగ్, బాలలపై లైంగిక కార్యకలాపాలు జరిపే వారి కొరకు వినియోగించబడవచ్చు.
- బాల కార్మికులుగా, కట్టు బానిసలుగా, క్లిష్టమైన పరిస్థితుల్లో పనిచేయడానికి వినియోగించబడవచ్చు.

- సర్కస్‌లోను, ఒంటెల పరుగు పందాలలో జాకీలుగా బాలలను ఉపయోగిస్తారు
- చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనుటకు, ఉదాహరణకు - భిక్షాటన, శరీర అవయవాలు అమ్ముకోవడం, అక్రమ ఆయుధాల విక్రయం, మాదకద్రవ్యాల రవాణా లాంటి వాటిల్లో బాలలు వాడుకోబడుతారు.
- ఘర్షణలు జరిగే ప్రాంతాల్లో బాలలను సైనికులుగా ఉపయోగించుకుంటారు



## పెళ్లి పేరుతో మోసగించబడిన బాలికలు ఎదుర్కుంటున్న సమస్యలు

- భర్తకు ఉండే సుఖ వ్యాధులు, హెచ్ఐవి/ఎయిడ్స్ బాలికలకు సోకుతాయి
- లైంగిక హింసకు/వేధింపులకు గురికావచ్చు
- డబ్బు కోసం ఇతరులతో లైంగిక సంభోగంలో పాల్గొనమని భర్త నే బలవంతం చేయవచ్చు
- చెప్పిన ప్రాంతానికి కాకుండా వేరే ప్రాంతాలకు బాలికలను తరలించవచ్చు
- లైంగిక హింసకు/వేధింపుల వలన మానసిక వ్యధకు గురికావచ్చు
- పెళ్లి పిల్లలను వేశ్యా గృహాలకు, అమ్మివేయవచ్చు
- బలవంతంగా శ్రామిక దోపిడికి గురికావచ్చు

## అక్రమ రవాణాకు గురి కాబడిన బాలల పరిస్థితి :

### శారీరక ఆరోగ్య పరిస్థితి

- అక్రమ రవాణాకు గురియైన బాలలు వివిధ రకాలైన వ్యాధులకు గురవుతారు. ముఖ్యంగా సుఖ వ్యాధులతో పాటు హెచ్ఐవి/ఎయిడ్స్ బారిన పడుతారు.

- అక్రమ రవాణాకు గురియైన బాలలు వివిధ రకాలైన జబ్బులకు గురి కావాల్సి వస్తుంది. అందులో తలనొప్పి, ఛాతినొప్పి, ఊపరితిత్తుల వ్యాధులు, మగతగా ఉండుట, కడుపు నొప్పి, పొత్తికడుపులో నొప్పి, వీపు నొప్పి, చర్మ వ్యాధుల బారిన పడుతారు.
- చిన్న వయస్సులో గర్భం దాల్చడం,
- గర్భం దాల్చటం వల్ల వచ్చే ఇబ్బందులతో పాటు, వారికి తెలియకుండానే, లేదా బలవంతంగా గర్భ విచ్ఛిత్తి చేయించడం
- బాధితులు తరుచుగా శారీరక హింసకు (తన్నులు తినడం) గురికావడంతోపాటు ఆహారం కూడా దొరకని దుస్థితి ఏర్పడుతుంది.
- బాధితుల మర్మాంగాలపై పుండ్లు, గాయాలు, మంటలతో బాధ పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

## మానసిక స్థితి

- ఆందోళనగా ఉండుట/ఒత్తిడికి లోనవుట
- జీవితంపై ఆశ లేకపోవుట
- స్వీయ కళంకభావన
- ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన

- నిద్ర పట్టక పోవుట/ అతిగా నిద్ర పోవుట
- పదే పదే బాల్య స్మృతులు గుర్తుకురావడం, ఆవేశం, ఆందోళన, తనపై తనకు విరక్తి,, కోపం, తనలో తాను నవ్వుకోవడం. ఏడవటం, మాట్లాడుకోవటం, కసి
- హటాత్తుగా ఏడవటం, ఎవరితో మాట్లాడక పోవుట, ఒంటరిగా ఉండడానికి ప్రయత్నించుట
- తనపై తనకు నమ్మకం లేకపోవుట (కొన్ని సార్లు తనపై తనకు ఎక్కువ నమ్మకం, ఆత్మ విశ్వాసం)
- సమాజం తనను వెలివేసిన భావన
- తనను తాను అసహ్యించుకోవటం
- తనకు తానే ఒక అమ్మకపు సరుకుగా భావించడం
- తనను తానే కించపరచుకోవటం
- ఒక్కక్కసారి తాను చేస్తున్నది తనకే తెలియని పరిస్థితి
- ప్రేమకు మరియు సెక్స్‌కు మధ్య తేడాను గుర్తించలేకపోవుట
- అధిక నీరసం, కొన్ని సమయాల్లో మూర్ఛలు

## ట్రాఫికర్స్ పట్ల గుర్తుంచుకోవలసిన విషయాలు

- పిల్లలను ఈ వృత్తిలో దించే వ్యక్తులు మంచి నెట్‌వర్క్ కలిగి ఉంటారు. పైకి కనిపించకుండా పెద్ద మనుషులుగా సమాజములో చలామణి అవుతూ రహస్యంగా ఈ చీకటి వ్యాపారం చేస్తూ ఉంటారు.
- వీరు చట్టాలకు దొరుకకుండా తప్పించుకుంటూ ఉంటారు
- వారి పేర్లు ఎప్పుడూ క్రిమినల్ రికార్డ్స్‌లో ఎక్కడా కనిపించవు
- సమస్యల్లో ఉన్నవారిని గుర్తించి, వారిని నమ్మించి , ఆశపెట్టి లేదా ప్రలోభపెట్టి లేదా బలవంతంగా అక్రమ రవాణా చేస్తుంటారు.



## ఆన్‌లైన్ భద్రత

ఈ రోజులలో అక్రమ రవాణా ఆన్‌లైన్ అంటే ఇంటర్నెట్ మరియు సోషల్ మీడియా ద్వారా మొదలవుతోంది. అందుకే బాలలు ఈ క్రింది విషయాలలో జాగ్రత్త పాటించాలి.

- సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పోస్ట్ చేయవద్దు.
- మీ ఫోటోలను ప్రైవేట్‌గా ఉంచండి.
- మీరు ఒక అసురక్షితమైన వైర్లెస్ నెట్వర్క్ లో ఉన్నప్పుడు సున్నితమైన సమాచారం పొందుపరచాల్సిన ఫారములను పూరించకండి.
- సోషల్ మీడియాలో అపరిచితులతో మాట్లాడినప్పుడు జాగ్రత్తగా ఉండండి.



- ఇంటర్నెట్ ఎప్పటికీ ఉంటుంది – దానిలోనికి వెళ్ళిన సమాచారం ఏదైనా, ఎప్పటికీ ఉండిపోతుంది.
- మీ చిరునామా, ఫోన్ నంబర్ లేదా ఏ ఇతర వ్యక్తిగత వివరాలను మీ Facebook, Twitter లేదా ఇతర ఆన్‌లైన్‌లో ప్లాట్ ఫారంలలో చేర్చవద్దు
- మీరున్న ప్రదేశాన్ని (Location) తెలియపరుచవద్దు.
- మీకు తెలియని వ్యక్తులతో స్నేహం చేయవద్దు

## పిల్లల అక్రమ రవాణా/దుర్వినియోగానికి గురికాకుండా అప్రమత్తంగా ఉండడానికి తీసుకోవలసిన రక్షణ చిట్కాలు

1. మీరు రక్షణ కోసం ఎవరిని సంప్రదించాలో వారి పేరు, చిరునామా మరియు ఫోన్ నంబర్(లు) తెలుసుకోండి.
2. సహాయం కోసం ఎలా మరియు ఎప్పుడు కాల్ చేయాలో తెలుసుకోండి.
3. మీరు ఎవరి గురించైనా భయపడుతుంటే, భద్రత కొరకు వారి నుంచి దూరంగా పరుగెత్తండి.
4. మీరు సురక్షితంగా లేరని భావిస్తే, దృఢమైన మరియు స్థిరమైన ఆలోచనలతో ఉండండి.

5. మీ తల్లిదండ్రుల నుండి ఒక విషయాన్ని రహస్యంగా ఉంచాలని మిమ్మల్ని అడిగే వారిపట్ల జాగ్రత్త వహించండి.

6. ఫోన్లో లేదా మీ ఇంటి తలుపు తడుతున్న ఎవరికైనా మీరు ఇంట్లో ఒంటరిగా ఉన్న విషయం తెలియనీయకండి.

7. మీరు ఎప్పుడైనా ఒక ప్రదేశంలో తప్పిపోయినట్లితే, దగ్గరలో ఉన్న దుకాణంలో ఉన్న ఒకరిని సహాయం కోసం అడగండి. మరియు మీరు దొరికేదాకా ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండండి.

8. మీరు ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి పోతున్నప్పుడు షార్ట్ కట్ దారులను ఉపయోగించకండి.

9. మీరు ఎప్పుడైనా "ట్రాప్" చేయబడితే, గట్టిగా అరవండి, తన్నండి, కోరకండి, మరియు మీరు అక్కడి నుండి దూరంగా పోయేవిధంగా పోరాడండి. "ట్రాప్" చేసిన వ్యక్తి మీకు ఏమి చెప్తే దానిని ఎప్పుడూ నమ్మకండి.

10. మీకు అసౌకర్యంగా ఉండేదని భావించే దానిని ఎవ్వరైనా చేయమని అడిగితే మీ తల్లిదండ్రులకు లేదా విశ్వసనీయమైన పెద్దలకు చెప్పండి. మీ మనసు చెప్పినమాట వినండి.

11. ఇంటర్నెట్ వాడుకునే ముందు ఎల్లప్పుడూ మీ తల్లిదండ్రుల అనుమతి తీసుకోండి.

12. మీ తల్లిదండ్రుల అనుమతి లేకుండా ఆన్‌లైన్‌లో ఎవరితోనూ మాట్లాడకూడదు.

13. ఒక విషయం రహస్యంగా ఉంచమని, మీ తల్లిదండ్రులకు తెలుపకూడదని ఎవ్వరైనా బెదిరిస్తే ఎన్నడూ భయపడకండి. వెంటనే తల్లిదండ్రులకు చెప్పండి.



## బాలల రక్షణ చట్టాలు:

### బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (POCSO Act) - 2012

POSCO చట్టం 14వ నవంబర్, 2012 నాడు ప్రతిపాదించబడింది. ఇది జమ్మూ మరియు కాశ్మీర్ మినహా భారత దేశమంతట అమలుచేయబడుతుంది.

- ఈ చట్టం ప్రకారం బాలలు అంటే 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న వారు (సెక్షన్ -2)
- ఈ చట్టం క్రింద అయిదు రకాలైన లైంగిక నేరాలకు శిక్షలు వేయబడుతాయి.
  - → అవి చొప్పించే లైంగిక దాడి రేప్ (శిక్ష-7 సంవత్సరాల కన్నా తక్కువ కాని జైలు శిక్ష - ఇది జీవిత ఖైదు కూడా కావచ్చు) మరియు జరిమానా (సెక్షన్ 4) కూడా విధించబదవచ్చు,
  - → దారుణమైన చొప్పించె లైంగిక దాడి రేప్ మరియు హింస (10 సంవత్సరాల కన్నా తక్కువ కాని జైలు శిక్ష - ఇది జీవిత ఖైదు కూడా కావచ్చు. మరియు జరిమానా (సెక్షన్ 4) కూడా విధించబదవచ్చు.
  - → చొప్పించబడని లైంగిక దాడి లైంగిక వేధింపులు (3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల జైలు శిక్ష) మరియు జరిమానా (సెక్షన్ 4) కూడా విధించబడవచ్చు,

→ దారుణమైన చొప్పించబడని లైంగిక దాడి / లైంగిక హింస (5 సంవత్సరాల కన్నా తక్కువ కాని జైలు, అది 7 సంవత్సరాల వరకు పొడిగించవచ్చు) దానితో పాటు జరిమానా కూడా విధించబడువచ్చు.

→ మరియు లైంగిక వేధింపులు (3 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా కూడా విధించబడవచ్చు)

→ పై నేరాలలో బాలలు 12 సంవత్సరాలలోపు వారైతే మరణ శిక్ష వేయవచ్చును (చట్టసవరణ, 2018)

- అశ్లీల సాహిత్యానికి, లేదా అశ్లీల చిత్రాలు తీయడానికి బాలలను ఉపయోగించుట, బాలల శరీర భాగాలను చూపించుట కూడా ఒక నేరంగా పరిగణించబడుతుంది (మొదటి సారి అయినట్లయితే 5 సంవత్సరాల జైలు, రెండవ సారి అయినట్లయితే 7 సంవత్సరాల జైలు శిక్ష)
- నేరాన్ని ప్రోత్సహించుట, లేదా నేరాన్ని చేయడానికి ప్రయత్నించుట కూడా శిక్షార్హం (1 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా)
- నేరం జరిగింది అని తెలిసి కూడా రిజిస్టర్ చేయని పక్షములో (శిక్ష: 6 నెలలు మరియు / లేదా జరిమానా విధించబడుతుంది.

- బాలల పట్ల జరిగే లైంగిక నేరాలను విచారించెందుకు ప్రత్యేకమైన కోర్టులను ఏర్పాటుచేయాలి.(సెక్షన్–28). నేరం జరిగినట్లు తెలిసిన తరాత ఒక సంవత్సర కాలములో ఈ ప్రత్యేక కోర్టు విచారణ పూర్తిచేసి నేరస్తులకు శిక్షలు వేయాల్సి ఉంటుంది
- ఈ ప్రత్యేక కోర్టులు బాలలకు స్నేహ పూర్వకంగా ఉండి వారి గోప్యత కాపాడేలా మరియు వారి ఆత్మ గౌరవాన్ని రక్షించేలా ఉండాలి.
- తల్లి దండ్రుల సమక్షములో, లేదా బాలలు తాము నమ్మే ఒక వ్యక్తి ముందు విచారణ చేస్తూ దానిని కెమెరాలో రికార్డ్ చేయాలి.
- బాలలు ఒక న్యాయవ్యాది సహాయం తీసుకోవచ్చు. ఒక వేళ న్యాయవాదికి తల్లిదండ్రులు ఫీజు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నట్లయితే లీగల్ సర్వీసెస్ అథారిటీ ఒక న్యాయవాదిని నియమిస్తుంది.

### జువనైల్ జస్టిస్ యాక్ట్ (కేర్ & ప్రొటెక్షన్) - 2015

- JJ యాక్ట్ ప్రకారం 18 సంవత్సరాల కన్నా తక్కువ వయస్సు ఉన్న వారిని బాలలుగా పరిగణించబడుతారు.
- ఒక వేళ క్రూరమైన నేరములో పాల్గొన్న నేరస్తుడు 16 - 18 సంవత్సరాల వయస్సు ఉన్న వారిని కూడా పెద్దవారిగా పరిగణించబడుతారు (తక్కువలో తక్కువ 7 సంవత్సరాల జైలు శిక్ష).

- ఈ యాక్ట్ క్రింద బాలలు రెండు రకాలు. వారి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన వారు మరియు చట్టంతో విభేదించేవారు.
- 16 - 18 సంవత్సరాల వయస్సు ఉన్న వారు నేరము చేసి 21 సంవత్సరాల తర్వాత పట్టుబడితే వారు పెద్దవారుగా పరిగణించబడుతారు (3–7 సంవత్సరాల జైలు శిక్ష)
- బాలలకు జీవిత ఖైదు గానీ మరణ శిక్ష గానీ విధించడానికి వీలు లేదు.
- ప్రతి జిల్లాలో ఒక మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్, ఒక మహిళతో కలుపుకొని ఇద్దరు సామాజిక కార్యకర్తలతో జువనైల్ జస్టిస్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలి. ఈ బోర్డ్ ప్రాథమిక విచారణ జరిపి నియమిత కాలములో రిహాబిలిటేషన్ కేంద్రానికి పంపించాలా లేక పెద్దవారిని విచారించినట్లు కోర్టుకు పంపాలో నిర్ణయిస్తుంది. నిర్ణయాన్ని తీసుకునేందుకు మానసిక వైద్యుని లేదా సామాజిక కార్యకర్త సహాయం తీసుకోవచ్చు.

## రక్షణ మరియు సంరక్షణ అవసరమైన బాలలు:

- బాలల సమస్యల పరిష్కారములో అనుభవం ఉన్న ఒక చైర్ పర్సన్, నలుగురు ఇతర సభ్యులతో ఒక చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలి. నలుగురు సభ్యులలో ఒకరు మహిళా సభ్యురాలు తప్పకుండా ఉండాలి. విడిచి పెట్టబడిన బాలుడు లేదా

బాలికను కేర్ హోంకి పంపించాలా, దత్తత కు ఇవ్వాలా లేదా ఫాస్టర్ కేర్లో ఉంచాలా అని నిర్ణయిస్తారు.

- అనాధగా నిర్ధారించబడిన బాలుని/బాలికను 30 రోజుల్లో దేశములో ఎవ్వరైనా దత్తత తీసుకోక పోయినట్లయితే విదేశీయులకు దత్తత ఇవ్వవచ్చును.
- దత్తత తీసుకునే తల్లిదండ్రులు ఆర్థికంగా మరియు శారీరకంగా బాగుండాలి. ఒంటరి లేదా విడాకులు పొందిన వారు కూడా దత్తత తీసుకోవచ్చు. ఒంటరి మగవానికి ఆడపిల్లను దత్తత ఇవ్వడానికి వీలులేదు. దత్తత ఇచ్చే సమయములో అంగవైకల్యం ఉన్నవారిని ముందుగా దత్తత ఇస్తారు. దత్తత ఇచ్చిన తల్లిదండ్రులు ఒక నెలలోపు తమ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవచ్చు.
- బాలలను కొనడం మరియు అమ్మడం నేరం. దీనికి 5 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుంది. బాలలకు మత్తు మందులు మరియు మాధక ద్రవ్యాలు ఇవ్వడం కూడా నేరమే. దీనికి 7 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుంది.
- బాలల సంరక్షణ కొరకు ఏర్పాటు చేసే సంస్థలు రిజిస్టర్ చేయబడాలి. బాలలకు కార్పోరల్ శిక్షలు వేయడం నేరంగా పరిగణించబడుతుంది.
- మీడియాలో బాల నేరస్తుల వివరాలు బయట పెట్టడానికి వీలులేదు.



## అక్రమ రవాణా - భారతీయ చట్టాలు

- భారత రాజ్యాంగం ఆర్టికల్ 23 ప్రకారం బలవంతంగా శ్రమ చేయించడం, అక్రమ రవాణా కార్యకలాపాలు నిషేధించబడ్డాయి.
- భారత శిక్షాస్మృతి 370 ప్రకారం అక్రమ రవాణా కార్యకలాపాలు నిషేధించబడ్డాయి.
- ఒక వ్యక్తి ఇతరులను ఎవరినైనా స్త్రీ, పురుష, పిల్లలను కిడ్నాప్ చేసినచో, వారిని బానిసలుగా వాడుకొనినచో కఠినముగా శిక్షించబడును.

- ఐ.టి.పి. చట్టం ప్రకారం ఏ వ్యక్తినైనా అక్రమ రవాణా గావించి లైంగికంగా దుర్వినియోగపరిచినా శిక్షార్హులగుదురు.

## అక్రమ రవాణాకు శిక్షలు :

- చేసిన నేరాన్ని బట్టి అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తులను 7 సంవత్సరాల నుండి యావజ్జీవిత శిక్ష వరకు విధించవచ్చును.
- ఇతరులను తన వద్ద బందీగా ఉంచుకున్నచో 1 నుండి 3 నెలల జైలు శిక్ష విధించవచ్చును.
- భౌతిక దోపిడీ కొరకు వ్యక్తిని అక్రమ రవాణా చేసిన ఎడల 7 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించబడును.
- కిడ్నాప్ చేసినచో 7 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించబడును.
- వేశ్యావృత్తి కొరకు ఒక వ్యక్తిని అమ్మినచో 7 సంవత్సరముల జైలు శిక్ష, జరిమానా విధించబడును.
- చిన్న పిల్లలను కిడ్నాప్ చేసి యాచక వృత్తికి వినియోగించిన ఎడల 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించబడును.
- బలవంతంగా వ్యభిచారము కొరకు ఎవరినైనా అమ్మిన ఎడల 14 సంవత్సరముల యావజ్జీవ కారాగార శిక్ష విధించబడును.

## Help at Hand:




| | | |
|---|---|---|
| E-Mail | : | sheteamrachakonda@gmail.com |
| Whatsapp | : | 9490617111 |
| Facebook | : | sheteamsrachakonda |
| Twitter | : | @she-teamrck1 |
| Dial # | : | 100 |

## 07 She Teams

| | | |
|---|---|---|
| Kushaiguda Division She Team | : | 9490617348 |
| Malkajgiri Division She Team | : | 8333993518 |
| Vanasthalipuram Divison She Team | : | 9490617366 |
| LB Nagar Division She Team | : | 9490617371 |
| Ibrahimpatnam Division She Team | : | 7901099260 |
| Choutuppal Division She Team | : | 7901099259 |
| Bhongir Division She Team | : | 7901099258 |

## తరుణి స్వచ్ఛంద సంస్థ

**తరుణి** సంస్థ 2000 సంవత్సరంలో బాలలు మరియు స్త్రీల అభివృద్ధి, హక్కుల సాధనకు ఏర్పాటు చేయబడినది. సమాజంలో స్త్రీలు పురుషులతో సమానంగా అవకాశాలు, హక్కులు పొందేటట్లు చూడాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఏర్పడినది.

గత 16 సంవత్సరాలుగా బాల్య వివాహాలు మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలల అక్రమ రవాణా నివారణ కొరకు పాటు పడుతున్నది.

తరుణి బాలికా సంఘాలు ఏర్పాటు చేసి దాదాపు పన్నెండు వేల మంది బాలికల బ్రతుకులలో వెలుగులు నింపింది. వందల కొలది బాల్యవివాహాలు ఆపడం మరియు బాల్య వివాహ చట్టంలో మార్పులు తీసుకురావడంలో ప్రధాన భూమిక పోషించడం తరుణి సాధించిన విజయాలు.

వరంగల్ జిల్లాలో జిన్నింగ్ మిల్లులలో మరియు ఇటుక బట్టీలలో బాలలు పని చేయకుండా చూడడంలో విజయం సాధించింది. బాలల అక్రమ రవాణాకు గురి కాకుండా వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసి స్వశక్తితో ముందుకు సాగడానికి దోహదపడుతోంది తరుణి.

గర్ల్స్ అడ్వకసీ అలయెన్స్ (GAA) ప్రాజక్టులో తెలంగాణకు నోడల్ సంస్థగా తరుణి పని చేస్తోంది. మిగతా సంస్థల భాగస్వామ్యంతో బాలికల హక్కులు రక్షించబడే విధంగా పని చేయడానికి నడుం బిగించింది.

**తరుణోపాయం :** బాలలు స్త్రీలు మీకున్న సమస్యలను క్రింది నంబరుకి ఎస్.యం.ఎస్. చేయ్యండి పరిష్కారాలు పొందండి

**SMS Helpline: 9000243000**

ఇ.నెం. 17-1-382/ఎన్/27/బి, నాగార్జున కాలనీ, వైశాలీనగర్ పోస్ట్, చంపాపేట్ దగ్గర, హైదరాబాద్-500 079, తెలంగాణ.
ఫోన్: 040-24072038 | Email : mamatha@tharuni.org | Website : www.tharuni.org